గల్పిక:

# బాధ్యత

"రావు"

జోగులుకు తలుచుకున్న కొద్దీ దుఃఖం పొర్లివచ్చింది నాగులు తనకు నెలకోనూరు రూపాయ లెందు కివ్వ గూడదూ? నాగులు చెల్లెల్ని తను చేసు కోలా? నాగులు నెల నెలా మూడువందలు సంపాదిస్తాడే? వా డెక్కువేం? తను నాగులుకన్న ఎందులో తీసిపోయినాడని తన జీతం నూరు రూపాయలే కావాలి? నాగులు తనలాగా "ఎంత ఘాటు ప్రేమరా" పాడగలడా?

తను నూరు రూపాయలతో సిగిరెట్లు కూడా నానా ఇబ్బంది పడుతూంటే నాగులు హాయిగా, రాజాలాగా, నెలకు మూడేసివందలు ఖర్చు చేస్తూ కులుకుతాడా? సిగిరెట్లుకూడా కాల్చలేని దద్దమ్మ తన చెల్లెలి మొగుడికి తనకన్న బాగా జరిగేట్టు చూసే బాధ్యత తనపై ఉన్నదన్న జ్ఞానం కూడా ఆ నాగులుకు లేదేం?


పైబ్రా
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధు లను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగ జేయుటలో మా పైబ్రా మిక్కిలి ఘనతవహించి నది అన్ని షాపులలో దొరకును
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరి
★ బెజవాడ ★


కాకపోయినా తనకన్న ఎక్కువ జీతం గలవాడి చెల్లెల్ని చేసుకోవటం తనదే తప్పు ఏం గౌరవం ఉంటుంది? నాగులు నంగనాచి పైకి "బావా, బావా" అంటూ ఎంతో గౌరవం ఉన్నట్టు మాట్లాడతాడు గాని లోపల అహం ఉండదనా? ఎందు కుండదూ? తన కన్న మూడు రెట్లు సంపాదిస్తూంటేనూ? ఉద్యోగం లేని వెధవనుగా చూసి వాడి చెల్లెల్ని చేసుకుంటే తనకీ బాధే లేకపోను! అన్నట్టు ఈ నాగులు తన పెళ్ళినాటికి ఉద్యోగం లేనివెధవే! అదృష్టం కలిసొచ్చి ఉద్యోగం దొరికింది

ఇది చాలా అన్యాయం-తనపెళ్ళి తనకు కలిసి రాకుండా నాగులుకు కలిసిరావటం! వెధవ దేవుడికి బుద్ధిలేదు, ముందుగా చెల్లెళ్ళ భర్తలకి ఉద్యోగాలు ఇప్పించి, అనంతరం పెళ్ళాల అన్నలకి చిన్న ఉద్యోగాలిప్పించాలన్న జ్ఞానం వాడి కుండాలి! అంతా కమ్యూనిజం మాట్లాడేవాళ్ళేగాని ఒక్కరూ ఆచరించరు

"నెలకో వందరూపాయలు నువు నా కెందు కివ్వవు? నా సమస్య నువు చూస్తావని కాకపోతే నీ చెల్లెల్ని ఎందుకు చేసుకున్నా ననుకున్నావు? నేను జీతం చాలక అవస్థపడుతుంటే హాయిగా జీవించటానికి నీకు మనసెట్లా ఒప్పుతున్నది?" అని అడిగేశాడు జోగులు నాగుల్ని

జోగులు మాట్లాడటం చాతకానివాడని గాని, అందరితోనూ ఇట్లాగే అమర్యాదగా మాట్లాడతాడనిగాని అనుకోరాదు నాగులు తన బావమరిది గనకనూ, బావమరిదిదగ్గర నోరు పారేసుకునే హక్కు దేవుడందరికీ ఇచ్చాడు గనకనూ జోగులు అట్లా మాట్లాడాడు

"నేనేం సుఖపడుతున్నాను, బావా? గంపెడు సంసారం జీతంలో అయిదోవంతు అద్దెకే అయిపోతోంది అప్పటికీ నువ్వడిగినప్పుడల్లా పాతికా పరకా ఇస్తూనే ఉంటిని మా ఆవిడ కొక చీర కొని ఎన్నాళ్ళయిందో! దానికీ పిల్లలకూ బట్టలు కొందామని ఉంచినడబ్బు మొన్న నీ కిచ్చేశాను వాళ్ళు చింకిగుడ్డలు కట్టుకు తిరుగుతున్నారు," అన్నాడు నాగులు

"మూడ వందల రూపాయలు తెచ్చే వాడివి నీకే అట్లా ఉంటే వందరూపాయల వాణ్ణి నాకెట్లా ఉండాలి?"

"నిజమే నీకున్న తెలివి తేటలకి ఇంకా మంచి ఉద్యోగం దొరకాలిసిందే"

"ఈ కష్టప్రియాలు నాకు పనికి రావు నీకీ ఉద్యోగం దొరికినప్పుడు దాన్ని నా కిప్పించలేకపోయావా? నాకు మంచి ఉద్యోగం ఇప్పించే భారం నీదే! నాకీ దరిద్రపు ఉద్యోగం అవమానంగా ఉంది నెలాఖరునుంచి మానేస్తున్నాను"

"అదేంపని? నేను నీకు ఉద్యోగాలిప్పించేపాటివాణ్ణా?"

"నువు తెచ్చుకోగలవేం?"

ఇది తీరే సమస్యకాదు నాగులు తీర్చే సమస్య అంతకన్నా కాదు జోగులు చేస్తూ చేస్తూ ఉన్న ఉద్యోగంకాస్తా మానేసి నాగులింట భార్యతో సహా మకాం పెట్టాడు

నెల తిరిగేసరికి నాగులు ప్రాణం ఉడ్డుగుడుచుకున్నది జోగులు రాజోపచారాలన్నీ అడిగి, దబాయించి చేయించుకుంటున్నాడు రోజూ రెండుసార్లు సుష్టుగా భోజనం, రెండుసార్లు టిఫినూ, రోజు విడిచి రోజు సినీమాలూనూ!

ఒకనాటి సాయంకాలం దీపాలుపెట్టి జోగులు ఇంటకి వచ్చేసరికి నాగులూ, భార్యా, పిల్లలూ ప్రయాణ సన్నాహంలో ఉన్నారు

"ఎక్కడికి?" అన్నాడు జోగులు

"నాక్కా ఒక బొంగురది ఉన్నాడు వాడింటిమీద పడటానికి," అన్నాడు నాగులు

"నేనూ వస్తా"

"రైలుచార్జీకి డబ్బుందా?"

"నీ దగ్గర లేదూ?"

"నాదగ్గర సరిగా మూడు పావలాలున్నది టిక్కెట్లు ముందే కొనేశాను"

నాగులుకుటుంబం బండిలో ఎక్కి కూచుంది

"ఇంత నీచుడివని నేను కలలోకూడా అనుకోలేదు అనుకునుంటే నీచెల్లెల్ని చేసుకుని ఉండను ఇప్పుడన్నా మించిపోలేదు, దాన్ని వొదిలేస్తాను," అన్నాడు జోగులు.

"వొదిలెయ్యి నీకు పాతికా పరకా ఇవ్వవలసిన అవసరం నాకు తప్పుతుంది," అన్నాడు నాగులు

బండి కదలింది జోగులు పట్టలేక నడివీధిలో నిలబడి బావురుమని ఏడిచాడు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Mdaras